# జాతకం

పేరు: షేక్ రషీద్ అహ్మద్
పుట్టినతేది: 30-07-1989, ఉదయం: 05:59 సుమారుగా
పుట్టిన ఊరు: మేడేపల్లి, నుదిగొండ(మం), ఖమ్మం జిల్లా.
**ప్రశ్న: మేడమ్‌గారు, నేను యంఎన్‌సీ కంపెనీలో పనిచేస్తున్నాను. నాకు గవర్నమెంట్ జాబ్ ఎప్పుడు వస్తుంది. నా జీవతం ఎలా ఉంటుంది.**
'కుజు' అంతర్దశలో అవకాశాలు కనపడుతు న్నాయి. అంటే దాదాపు 2014నుండి 2015 చివరిలోపల, అలాగే పరిహారాలు చాలా అవసరం. ★ 'పగడం' ఒక కేరట్‌పైన కుడిచేతి ఉంగరం వేలుకి ధరించండి.
★ ప్రతి శుక్రవారం మీకు ఇష్టమైన ప్రార్థనా స్థల సందర్శన
★ ఇంటికి ఆగ్నేయదోషము లేకుండా జాగ్రత్త పడండి.

★★★

పేరు: మహేష్‌కుమార్
పుట్టినతేది: 20-09-1979, రాత్రి: 07:20 ని.
పుట్టిన ఊరు: హుజురాబాద్, కరీంనగర్
**ప్రశ్న: మేడమ్!నాకు పెళ్లి ఎప్పుడు అవుతుంది.**
మీకు 'బుధుని' అంతర్దశలో అంటే 2014-2015 మధ్య అవకాశాలున్నాయి. అయితే మీకు ఏమన్న 'పచ్చ' లాంటిది ధరిస్తున్న, ఉంటున్న ఇల్లు 'ఉత్తరం' అయినా కొంచెం ఇబ్బందిగా ఉంటుంది.
★ కుడిచేతి ఉంగరం వేలుకి 'ముత్యం' ధరించండి ★ ప్రతి 'బుధవారం' దేవాలయ సందర్శన (16 వారాలు) ★ తూర్పు, వాయివ్యం, దక్షిణం పనికి వస్తాయి.

★★★

పేరు: కొండ వినోదరాజు
పుట్టినతేది: 15-08-1987, సమయం: 12:00 మధ్య 12.30, పుట్టిన ప్రదేశం: హైదరాబాదు, వివాహతేది: 14-04-2012, భార్య పేరు: రజిత
**ప్రశ్న: మేడమ్‌గారు, నా జాతకం చెప్పగలరు. రింగ్‌కి ఎ స్టోన్ పెట్టుకొంటే మంచిది.**
మీరు ఇద్దరూ పర్సనల్ అపాయింట్‌మెంట్ ద్వారా సంప్రదించి మీ వ్యకిగత ప్రశ్నలు అడిగి పరిహారాలు పాటిం చుట మేలు. మీరు 'ఇంద్రనీలం' ఒక కేరట్ పైన కుడిచేతి మధ్యవేలుకి ధరించుట మంచిది. 'ఆదివారం' దేవాలయ సందర్శన మేలు. అలాగే మీకు 'తూర్పు' దిశ అంతగా మంచిదికాదు.

★★★

పేరు: సంజీవరెడ్డి
పుట్టినతేది: 07-08-1978, ఉదయం: 6:00
పుట్టిన ఊరు: ఒబులవారి పల్లి(మం), కడపజిల్లా
**ప్రశ్న: మేడమ్‌గారు, నా ఉద్యోగం మరియు పెళ్లి గురించి చెప్పగలరు.**

## నాకు జాబ్ ఎప్పుడు వస్తుంది

నడిచే దశలు వివాహానికి అనుకూల సమయాన్ని సూచిస్తున్నాయి. అయితే ఆశించే ఫలితాలపై పరిహారాలు: ★ వీలయినంత వరకూ ఆగ్నేయదోషము లేకుండా జాగ్రత్త పడగలరు. ★ చేతికి 'డైమండ్' ధరించవద్దు.
★ 'పగడం' కుడిచేతి ఉంగరం వేలుకి ఒక కేరెట్‌పైన మంచిది. ★ వీలయినంతవరకు దక్షిణం, ఈశాన్యం, తూర్పు, మంచిది.

★★★

పేరు: సి. సుబ్బారావు, పుట్టినతేది: 11-04-1963, ఉదయం: 04:20 నుండి 04:30 మధ్య కాలంలో, ఊరు: రాజమండ్రి దగ్గర
**ప్రశ్న: మేడమ్‌గారు, నా ఆర్థిక, సంతాన, వృత్తి మరియు ఆరోగ్య విషయములు గురించి చెప్పగలరు. నాకు మంచి రోజులు ఎప్పుడు వస్తాయి. నేను చెడు విషయములు ఎదుర్కొ నవలసి ఉంటుందా?**
నడిచేది ఏలనాటి శని కనుక దాదారపు 2017 దాకా అన్ని విషయాలలో, ఆలోచనలలో ఆచితూచి అడుగువేయండి. చిన్న చిన్న పరిహారాలు పాటించి మంచి ఫలితాలు పొందగలరు. ★ నక్షత్ర జపం, శని, గురు జపము ★ ఆగ్నేయ దోషము లేకుండా (తూర్పు ఆగ్నేయం, దక్షిణాగ్నేయం) చూసుకోండి.
★ పచ్చ, నీలం కలిపి కుడి చేతి మధ్య వ్రేలుకి ధరించుట.★ నల్ల ఆవుకి నువ్వులు, బెల్లం పెట్టుట. ★ ఈశ్వరునికి రుద్రాభిషేకము మేలు.

★★★

పేరు: మొగలిపూరి సురేష్‌కుమార్
పుట్టినతేది: 31-12-1964, ఉదయం: 04:21 ని॥, ఊరు: శ్రీకాకుళం
**ప్రశ్న: మేడమ్, నేను ఇప్పుడు ఉద్యోగం చేస్తున్న ప్రదేశం నుండి మారాలని అను కుంటున్నాను. ఎప్పుడు మారితే మంచిది?**
నడుస్తున్న దశల బట్టి స్థానచలనం ఉంది. ఏలినాటి శని ప్రభావం వుంది. ఆలోచన లు ఆచరణ లోకి రావటం కొంచెం జాప్యంగా ఉన్నాయి. '2014 మే' తర్వాత మారండి అయితే ప్రతి శనివారం, సోమ వారం శివాలయ సందర్శన, కెంపు, పుష్య రాగం ధరణి, వాయువ్య దోషము లేకుం డా జాగ్రత్త పడటం, శివునికి రుద్రాభిషేకం అవసరం. వీలయినంత వరకు ఆలోచించి జాగ్రత్తగా నిర్ణయాలు తీసుకొండి.

మీ సందేహాలని క్లుప్తంగా (మనిషికి 1 ప్రశ్న మాత్రమే) ఈ క్రింది వివరాలు వ్రాసి పంపండి. (పుట్టిన తేదీ వివరాలు లేనివారు 108 లోగా ఒక సంఖ్య వ్రాసి పంపండి. ఇది ప్రశ్న పద్ధతి, మనిషికి ఒక్క ప్రశ్న మాత్రమే)

పేరు : ..................................
పుట్టిన తేదీ : ..................................
పుట్టిన సమయం : ..................................
పుట్టిన ఊరు (మండలం) : ..................
ప్రశ్న : ..................................

పై వివరాలతో కూడిన లెటర్‌ను ఈ క్రింది అడ్రస్‌కు పంపండి...

'జాతకం' 'సూర్య' ఆదివారం
సూర్యసౌధ, ప్లాట్ నెం: 22,
రోడ్ నెంబర్: 5, జూబ్లీహిల్స్, హైదరాబాద్-33,
ఫ్యాక్స్: 040 2360 0024
sunday@suryaa.com

డా॥ ఈడుపుగంటి పద్మజారాణి
జ్యోతిష్య వాస్తు పండితురాలు,
ఫోన్: 8143383814.
www.padmajaastro.com

# రాశిఫలం

**20-10-2013 నుండి 26-10-2013**



**మేషం: అశ్వని, భరణి, కృత్తిక 1వ పాదం** (చూ, చే, చో, లా, లీ, లూ, లే, లో, అ)
మీకు సంబంధంలేని సమస్యలలో తలదూర్చి చిక్కులు తెచ్చుకుంటారు. ఆర్థిక సంస్థల నుండి ఋణం లభిస్తుంది. నూతన వ్యాపార ప్రారంభమునకు ప్రణాళికలు సిద్ధం చేసుకుంటారు. నిరుద్యోగులు పోటీ పరీక్షలలో విజయం సాధిస్తారు. చర్మ సంబంధ వ్యాధులు కలుగును.



**వృషభం: కృత్తిక 2, 3, 5 పా॥ రోహిణి 4వ పా॥ మృగశిర 1, 2 పా॥** (ఈ, ఊ, ఏ, ఓ, వా, వీ, వూ, వే, వో)
వృత్తి వ్యాపారములో శ్రమ పెరిగినప్పటికీ తిగిన ప్రతిఫలం పొందుతారు. ఈ రాశివారు ఈ నెల దుర్గ మాతను పూజించుట వలన శుభఫలితములు పొందగలరు. వివాధములకు, చెడ్డ వ్యక్తులకు దూరం గా ఉండండి. వృత్తి వ్యాపారములయందు పోటీ ఎక్కువగా ఉన్నప్పటికీ వారిపై విజయం సాధిస్తారు.



**మిథునం: మృగశిర 3, 4 పా॥ ఆర్ద్ర, పునర్వసు 1, 2, 3 పా॥** (కా, కీ, కూ, ఖాం, జా, చా, కే, కో, హా)
అజీర్ణ సంబంధ వ్యాధులు బాధిస్తాయి. న్యాయవాద వృత్తిలో విజయ అవకాశములు ఎక్కువగా ఉంటా యి. వాహన, వస్త్రలాభం, భార్య ద్వారా ధనప్రాప్తి. పుణ్యకార్యాలలో పాల్గొంటారు. దేవాలయాల అభి వృద్ధికి సహాయపడతారు. నూతన వ్యాపారములు ప్రారంభించుటకు కావాలిసిన ధనం ప్రాప్తిస్తుంది.



**కర్కాటకం: పునర్వసు 4 పా॥ పుష్యమి, ఆశ్లేష** (హీ, హు, హే, హొ, డా, డీ, డూ, డే, డో)
వాహనములు రిపేర్లు చేయిస్తారు. చెడు అలవాట్లకు దూరంగా ఉండే ప్రయత్నం చేస్తారు. స్త్రీలతో పరి చయం వలన చెడ్డపేరు వచ్చును. సంతానంలో ఒకరికి దూర ప్రాంతంలో ఉద్యోగం రావటం వలన కుటుంబానికి దూరం అగును. భూమికి సంబంధించిన లావాదేవీలలో ధనలాభం కలుగుతుంది.



**సింహం: మఖ, పుబ్బ, ఉత్తర 1 పా॥** (మా, మీ, మూ, మే, మో, టా, టీ, టూ, టే)
తల్లి ఆరోగ్య విషయంలో జాగ్రత్త పడవలసి వస్తుంది. భార్యభర్తల మధ్య తాత్కాలిక ఎడబాటు వస్తుం ది. సంతానం కోరే దంపతులు శుభవార్తలు వింటారు. పెద్దవారి ఆశీస్సులు లభిస్తాయి. ఉపాధ్యాయ వృత్తిలో ఉన్నవారి పేరు ప్రతిష్టలు పెరిగి గుర్తింపు వస్తుంది. రాజకీయ నాయకులకు పదవీ లాభం.



**కన్య: ఉత్తర 2, 3, 4 పా॥, హస్త చిత్త 1, 2 పా॥** (టో, పా, పీ, పూ, షా, ణా, ఢా, పే, పో)
రహస్యంగా ఉంచాలనుకున్నా విషయాలు బయటపడి అల్లరిపాలగుదురు. పోటీలలో విజయం పొం దుతారు. శుభకార్యములు జరుగును. ఉద్యోగులకు ప్రమోషన్‌తో పాటు ఆదాయం పెరుగుతుంది. విద్యార్థులు పోటీ పరీక్షలలో విజయం సాధిస్తారు. రాజకీయ నాయకులకు ప్రోత్సాహకరంగా ఉంటుంది.



**తుల: చిత్త 3, 4 పా॥ స్వాతి, విశాఖ 1, 2, 3 పా॥** (రా, రీ, రూ, రే, రో, తా, తీ, తూ, తే)
దూర ప్రాంతములలో ఉపాధికొరకు చేయు ప్రయత్నములు ఫలిస్తాయి. ఆర్థిక సమస్యలు ఎక్కువగా ఉంటాయి. వృత్తిలో అభివృద్ధి వస్తుంది. వివాహ ప్రయత్నములు ఫలిస్తాయి. కుటుంబంలో పెద్ద వయ స్సులో ఉన్న స్త్రీలు అనారోగ్యములకు గురి అగుదురు. వ్యాపారస్తులలో విభేదములు.



**వృశ్చికం: విశాఖ 4 పా॥, అనురాధ, జ్యేష్ఠ** (తో, నా, నీ, నూ, నే, నో, యా, యీ, యూ)
వ్యక్తిగత హోదా, ప్రతిష్ట పెరుగుతాయి. పోలీస్, రక్షణ శాఖలలో ఉన్నవారు సాహసంతో కష్టపడి పనిచే యవలసి వస్తుంది. అయిన వారి ద్వారా నిందలు ఎదుర్కోనవలసి వస్తుంది. గుడులను దర్శించుకుంటారు. ఇష్టలేకపోయిన చెడ్డ వ్యక్తులతో స్నేహం చేయవలసి వస్తుంది.



**ధనుస్సు: మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పా॥** (యే, యో, బా, బీ, భూ, ధా, భా, ఢా, బే)
స్త్రీలతో విరోధం, తల్లి ఆరోగ్య సమస్యలు, ఋణ ప్రయత్నములు ఫలిస్తాయి. కుటుంబంలో స్త్రీల మధ్య విరోధం వలన మానసిక అశాంతికి గురిఅగుదురు. న్యాయవాధులను కలుసుకుంటారు. మీ కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ గుర్తింపు అధికార హోదా లభిస్తుంది.



**మకరం: ఉత్తరాషాఢ 2, 3, 4 పా॥, శ్రవణం, ధనిష్ఠ 1, 2 పా॥** (బో, జా, జి, జూ, జో, ఖా, గా, గీ)
కళాకారులకు, కంప్యూటర్ రంగంలోని వారికి నూతన అవకాశములు వస్తాయి. ప్రేమికుల మధ్య మనఃస్పర్థలు వస్తాయి. మీ యొక్క తండ్రి లేదా కుమారునికి గుర్తింపు గౌరవం ఉండే పది లభిస్తుంది. మేధావులు, ఉన్నత విద్యావంతులు, అయినవారి సలహాలు స్వీకరిస్తారు.



**కుంభం: ధనిష్ఠ 3, 4 పా॥ శతభిషం, పూర్వాభాద్ర 1, 2, 3 పా॥** (గూ, గే, గో, సా, సీ, సూ, సే, సో, దా)
వృత్తిలో మార్పుకు చేయు ప్రయత్నాలు ఫలిస్తాయి. స్థిరాస్తులపై ఆదాయం లభిస్తుంది. అధికారంలో ఉన్న స్త్రీతో విరోధం వస్తుంది. ఇన్యూరెన్సుల ద్వారా, చిట్‌ఫండ్స్ ద్వారా పెద్ద మొత్తంలో ధనం చేతికి అందుతుంది. ప్రభుత్వ ఉద్యోగులు ఆకస్మిక సంఘటనలకు సిద్ధంగా ఉండాలి.



**మీనం: పూర్వాభాద్ర 4 పా॥, ఉత్తరాభాద్ర, రేవతి** (దీ, దూ, శ్యాం, ఝా, థా, దే, దో, చా, చీ)
ఇతరుల నుండి రావలసిన ధనం వచ్చును, వృత్తి ఉద్యోగములలో అనుకోని విధంగా ఆదాయం లభించును. స్త్రీల నుండి సహాయం లభిస్తుంది. భార్యకు అనారోగ్యం కారణంగా దంపతుల మధ్య ఎడబాటు వస్తుంది. అధికారంలో ఉన్న స్త్రీ వలన చికాకు ఏర్పడును.